

# ఎగిరే గుర్రాలు

వేలూరి వేంకటేశ్వరరావు

**ప్రవాసాంధ్ర కథ**

**పొద్దున్నే ఎనిమిదయ్యింది. బల్లుల్లా రకరకాల సైజుల కారులు, పెద్దవీ, చిన్నవీ, బుల్లిబుల్లివీ! గోడమీద బల్లులు పురుగు కనిపించంగానే దబుక్కున దూకినట్టు ముందు కారు వెనకాతల కాస్త జాగా కనిపించంగానే వెనక కారులు బల్లుల్లా దూక్కుంటుపోతున్నాయి. స్టాప్ అండ్ గో, స్టాప్ అండ్ గో ట్రాఫిక్.**

వరసగా, ఒక దాని వెనుక మరొకటి, బాంబుల్లాటి కారులు, అన్నీ రోల్స్ రయిన్ కార్లే! Jackson Towers ముందు "నో పార్కింగ్" అని రాసిపెట్టిన సర్కారు వారి బోర్డ్ పక్కనే రాంగ్‌సైడున హుందాగా ఆగుతాయి.

రోజూ సరిగ్గా ఇదే కథ. ఇదే వరస.

నల్లటోపి, నల్ల కోటు, తెల్లచొక్కా, నల్ల బోటై వేసుకున్న ఆరడుగుల తెల్ల డ్రైవరు, తెచ్చిపెట్టుకున్న నవ్వుతో రోల్స్ తలుపు తీసి పట్టుకుంటాడు, ఆనందరావు దిగటానికి. ఆనందరావు హ్యూగో బాస్ సూట్ మీద నలిగిన ముడత ఒక్కటి కూడా కనిపించదు. అది పాత సూట్ అయితేగా! ఆనందరావు ఒకరోజు వేసిన సూట్ రెండోరోజు వేసుకోడు. కుడిచేత్తో ఎడమపక్క జుట్టు సుతారంగా సర్దుకుంటాడు. ఎడమ చేతిలో సెల్‌ఫోన్ ఎడమ చెవి దగ్గిర పెడుతూ కారు దిగుతాడు. "పదకొండున్నరకల్లా కారు పట్టుకోరా, క్లబ్‌లో లంచ్ మీటింగ్‌కి వెళ్ళాలి" అని డ్రైవరుకి చెప్పుతాడు. వాడు, యెస్సర్ అంటూ పెట్టిన శాల్యూట్ అందుకొని ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ ఏడుమెట్లూ మూడు అంగల్లో దాటి, హాల్లో ఎలివేటర్ దగ్గరికొస్తాడు. ఒక అరడజను మందన్నా, "గుడ్ మార్నింగ్ ఏనాన్డ్" అంటూ తనకి అభివాదాలు చెప్పి, పక్కకి తప్పుకోవడం ఆనందరావుకి ఎంతో ఆనందం కలిగిస్తుంది. ఇది రోజూ జరిగే భాగవతమే! అయితేనేం! ఆనందరావు ఆనందానికి అడ్డేలేదు. పెంట్‌హౌస్ ఆఫీస్‌కి నేరుగా పోయే ఎలివేటర్ బటన్‌నొక్కి, రోలెక్స్ వాచ్‌లో టైమ్ చూసుకుంటాడు. "డాం ఎలివేటర్స్" అని చీదరించుకుంటాడు.

ఎక్కడి అనకాపల్లి, ఎక్కడి అమెరికా! తనకి తలమీద రెండు సుడులున్నాయి. తన మేనత్త మొగుడు వేళాకోళంగా అంటుండేవాడు, "ఒరేయ్ ఆనందం! నీకు తలమీద రెండు సుడులకీ ఇద్దరు పెళ్ళాలొస్తారురోయ్, అదృష్టవంతుడివి, ఫో!" అని. పెళ్ళాల సంగతి ఏమోకానీ, అదృష్టవంతుడన్నది మాత్రం నిజం. ఐదేళ్ళ క్రితం అమెరికా వస్తూనే అనుకున్నాడు, పాతికేళ్ళు నిండకముందే పదికోట్లు సంపాదించాలని. ఒక సుడి బాగా కలిసొచ్చిందన్నమాటే! తను పని చేస్తున్న కంప్యూటర్ కంపెనీ షేర్లు ఇంతై, ఇంతింతై, వామనుడిమూడోపాదంలాగా, ఆకాశాన్నంటుకున్నాయి, పూర్తిగా ఒక్క సంవత్సరం కూడా కాకముందే. కుడీయెడమా డబ్బు చేసింది, కంపెనీ. కోటీశ్వరుడయ్యాడు సంవత్సరం తిరక్కుండా. అదృష్టం అల్లాగ కలిసి రావాలి, ఎవడికైనా! ఆవిడేమో బంగారం లాంటి కూతురునిచ్చింది. ముప్పైయేళ్ళు రాకముందే, ఆ కంపెనీకి సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ అయ్యాడు. పెంట్‌హౌస్ ఆఫీసు. ఒక చిన్న కొండ. దానిమీద కట్టిన పెద్ద భవంతి ఆనందరావు ఇల్లు. ఆనందరావు ఇంటిముందు డ్రైవ్‌వే సరిగ్గా అరమైలు పొడుగుంటుందని ఎవరన్నా పొగిడినప్పుడు, ఒక్కసారిగా ఇంకో అడుగు పొడుగు పెరిగినట్టనిపించేది. అప్పుడు ఆనందరావు పెదవుల మీద ముసిముసి నవ్వులు చూడాలేగాని ఏ భావకవీ వర్ణించలేడు. నిరుడు, వాళ్ళావిడ ఒక చక్కటి అబ్బాయిని కన్నది. అత్తగారు, మామగారూ వచ్చి ఆరునెలలున్నారు. అల్లుడి భోగభాగ్యాలు చూసి మురిసిపోతూ అమ్మాయి అదృష్టం అని చెప్పుకోని మురిసిపోతూ, అత్తగారు తనకి, ఆవిడకీ రోజూ ఎండు మిరపకాయలతో దిష్టి తీయడం గుర్తుకు రాంగానే, ఆనందరావు పెదవుల మీద చిరునవ్వు అసంకల్పిత ప్రతీకార చర్యలా వచ్చేస్తుంది.

ఊహల గుర్రాలకి కళ్ళేలు వెయ్యడం ఎవరి తరం?

పొద్దున్నే తను ఆఫీసుకి వెళ్ళంగానే, ఆవిడ పిల్లలిద్దరినీ ఇంట్లోనే ఉండే పోలిష్ ఆయాని చూసుకోమని అప్పచెప్పి రెండో రోల్స్‌లో శాక్స్‌కి వెళ్ళి వుండాలి, ముసలి మెక్సికన్ డ్రైవర్‌ని తీసుకోని. ఆ డ్రైవర్ మీద ఆనందరావుకి మంచి నమ్మకం. శాక్స్‌లో షాపింగ్ పూర్తిచేసుకోని, ఇంటికెళ్ళి లంచ్ తింటుందో, లార్డ్స్‌లో నాజూగ్గా మినిస్ట్రానీ సూప్ ఇటాలియన్ క్రాకర్లూ సేవిస్తుందో! మళ్ళీ ఆనందరావు పెదాల మీద ఒకసారి ముసిముసి నవ్వులు ముసురుతాయి.


ఆఫీస్‌లోకి రాగానే తన ప్రైవేట్ సెక్రటరీ ఏంజలా, గుడ్‌మార్నింగ్ ఏనాన్డ్ అంటుంది. అవ్వాళ అజెండా ఏకరువు పెట్టడం మొదలెట్టుతుంది. జూనియర్ సెక్రటరీ క్రిష్టి గుడ్ మార్నింగ్ మిష్టర్ ఏనాన్డ్ అని నవ్వుతూ కప్పులో కాపుచీనో తెచ్చి ఇస్తుంది. థాంక్యూ అంటూ, ఏంజెలా చెప్పింది వింటూ, బల్లమీద కాగితాలు సర్దుతూ, కంప్యూటర్ స్క్రీన్ కేసి చూస్తూ, ask John to come in అని రిసెప్షనిస్ట్‌కి టెలిఫోన్ స్పీకర్లో ఆదేశం ఇస్తూ, కాపుచీనోలో రెండు పంచదార క్యూబులు వేసి స్పూన్‌తో నాజూగ్గా కలిపి చప్పరిస్తూ, కుర్చీలో కూలబడతాడు, ఆనవాయితీగా! అర్జునుడు రెండు చేతులతో బాణం వేయగలడని, వాడిని సవ్యసాచి అన్నారు. అది గుర్తొచ్చి ఆనందరావు ముసిముసి నవ్వులు నవ్వుకున్నాడు. తనో! నాలుగు పనులు ఒక్కసారే చెయ్యగలడు. అందుకే కాబోలు, మళ్ళీ ముసిముసి నవ్వులు ముఖం మీద తాండవమాడతాయి. తనని తెలుగు కవులు ద్విసవ్యసాచి అంటారు కాబోలు. ఈ తన పాత జోక్‌కి తనే మళ్ళీ ముసిముసి నవ్వులు నవ్వుకుంటాడు.

బల్లమీద మెరిసిపోతున్న క్రిస్టల్ ఫ్రేముల్లో ఆవిడ బొమ్మ, పిల్లల బొమ్మలూనూ, ఫ్రేములని తడిమి బొమ్మలకేసి చూస్తాడు ఆనందరావు. పిల్లలిద్దరూ బంగారం బొమ్మలు. ఆవిడ జుట్టులాగే మెత్తగా వుంటుంది వాళ్ళ జుట్టు. అమ్మాయి అంతా తన పోలికే అంటారు. అబ్బాయికి ఆవిడ పోలికలే ఎక్కువ. తండ్రిపోలికున్న అమ్మాయి అదృష్టవంతురాలంటారు.

(మిగతా 41వ పేజీలో)

అన్నదానం కొనసాగిస్తున్నారు. 200మంది భక్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం ఈ సౌకర్యం పొందుతున్నారు. అన్నదానం చేసేవారు 1116రూపాయల నుంచి ఆపై ఎంతయినా డిపాజిట్‌చేస్తే వచ్చే వడ్డీతో ఒకరోజు అన్నదానం జరిపిస్తామని ఇ.ఓ గోపాలకృష్ణారెడ్డి తెలిపారు. స్వామివారి ఆలయంలో నిర్వహించే పలు కైంకర్యాలకు డిపాజిట్లు నిర్ణయించారు. వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం కోరిన ఒకరోజు పేరు, గోత్రంల మీదుగా నిర్వహిస్తారు. శాశ్వత బ్రహోత్సవానికి ఎనిమిది వేల రూపాయలు, శాశ్వత కళ్యాణోత్సవానికి మూడువేలు, శాశ్వత సహస్రనామార్చనకు నిజాభిషేకం, నిత్య ప్రసాద వితరణలకు 1116 రూపాయలుచెల్లించి రసీదు తీసుకోవాలి. అండాళ్ అమ్మవారి అభిషేకం, అన్నదానంలకు కూడా 1116 రూపాయలుగా నిర్ణయించి అమలు చేస్తున్నారు.

యాదగిరిగుట్ట అభివృద్ధికి దేవస్థానం సహకరిస్తుంది. అయితే ఈ మేజర్ గ్రామ పంచాయితీ అభివృద్ధి చెందాలంటె దేవస్థానం గ్రాంటును పెంచాల్సిన అవసరం ఉందని సర్పంచ్ కైరంకొండ శ్రీదేవి తెలిపారు. దేవస్థానం నిధులను ఇతర ప్రాంతాలకు తరలించకుండా చూవాలని, ఈ ప్రాంత అభివృద్ధికి అధిక


కళ్యాణ మండపం

ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

*ఎలా రావాలి?*

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం రాయగిరి రైల్వే స్టేషన్‌కు ఆరుకిలో మీటర్ల దూరంలో ఉంది. భువనగిరి పట్టణానికి పదమూడు కిలో మీటర్ల దూరంలో ఉంది. రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగుతాయి. విజయవాడ, హైదరాబాద్‌ల నుంచి వచ్చే వారికి చాలా రైళ్ళు ఉన్నాయి. హైద్రాబాద్‌కు అరవై కిలో మీటర్ల దూరంలోఉంది. వివిధ ప్రాంతాల నుంచి గుట్టకు బస్సులున్నాయి. అలాగే టెంపుల్ టు టెంపుల్ ప్రాతిపదికన వీలయిన అన్ని దేవాలయాలకు గుట్ట డిపో బస్సులు నడుపుతున్నామని యాదగిరిగుట్ట డిపోమేనేజర్ టి.ఉషాదేవి తెలిపారు. హైదరాబాద్ సెక్టార్‌లో శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకునే భక్తుల కోసం గంటగంటకు బస్సులు నడుపుతున్నామన్నారు. రాయగిరి రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ బస్సులను కొండపైకి నడుపుతున్నామన్నారు. బస్‌స్టేషన్ నుంచి మినిబస్ ప్రతి పది నిమిషాలకు ఉంటుందని ఉష వివరించారు. రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి విచ్చేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలతో పాటు, వరంగల్, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి భక్తులు అత్యధికంగా వస్తుంటారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ దివ్యక్షేత్రాన్ని సందర్శించడానికి భక్తులు ఇతర ప్రాంతాల నుంచి కూడా రావడం ఆనవాయితీ. ■

# ఎగిరే గుర్రాలు

(36వ పేజీ తరువాయి)

ఈ సంవత్సరం ఎండల్లో ఆవిడనీ పిల్లలనీ తీసుకొని, నిరిటి నుంచీ అలా డాక్‌లో పడిఉన్న యాట్‌లో St. Johns island కి వెళ్ళాలి. ఏమయినా సరే, ఈ యేడు ఒక రెండు వారాలు యాట్ మీద గడపాలి. అది ఆ డాక్‌లో వేస్ట్‌గా పడి ఉన్నదా యి మరి! I wish I had 40 hours a day అనుకుంటాడు ఆనందరావు. అలా రోజుకో వందసార్లన్నా అనుకోవడం అలవాటయ్యింది, ఆనందరావుకి. యాట్‌కి జయంతి అని ఆవిడ పేరు నీలం రంగులో పెద్ద అక్షరాల్లో రాయించి ఆశ్చర్యపడేట్టు చెయ్యాలి. పిచ్చిది! అప్పుడు, దాని కళ్ళనిండా నీళ్ళు నిండిపోతాయి. చీరకొంగుతో ఆనంద భాష్పాలు తుడుచుకుంటూ వుంటే, "Don't! Your eyes are beautiful with that soft wetness in!" అని తను అంటే ఏమంటుందో! యాట్ ముందు prow దగ్గిర తలంటి పోసుకున్న జుట్టు విరబోసుకొని ఆమె నిలబడి వుండగా, ఆ మెత్తటి జుట్టు మీద సముద్రపు నీళ్ళు జల్లుగా పడి, ఆ జల్లు నీరెండలో ముత్యాల్లా మిలమిలమెరిసిపోతూ వుంటే, "న ఝట్కో జుల్ఫ్ సే పానీ, ఏమోతీ టూట్ జాయేగే" అని గొంతెత్తి మెత్తగా పాడితే, జయంతి సిగ్గుపడిపోతుంది. ప్రశాంతంగా రెండువారాల పాటు ఈ బాదరబందీ వదిలించుకొని ఈసారి తప్పకుండా హాయిగా యాట్‌లో సెయిల్ చేయాలి. సముద్రపు అవతలిగట్టున సూర్యుడు అస్తమిస్తుంటే, యాట్ డెక్ మీద జయంతి నడుం చుట్టూ చెయ్యివేసి, పిల్లలూ తనూ కూర్చొని రెప్పవాల్చకుండా ఆ సూర్యాస్తమ



యం చూస్తూ వుంటే, అబ్బా! పది కోట్ల ఎర్రమందారాలు విసిరేసినట్టు ఆకాశమంతా ఎర్రగా ఎంత బాగుంటుందో!

పరిగెత్తే కోరికలకి పగ్గాలేవీ?

ఇంకొక్క రెండేళ్ళు ఓపిక పట్టాలి, అంతే! తన కంపెనీ స్టాక్ ఇంకో పదిరెట్లు పెరిగిపోతుంది. ఆ తరువాత రిటైర్ అయి, బెజవాడ మార్తాండశాస్త్రిగారిని ఇక్కడికిరప్పించి వీణ వాయించడం నేర్చుకోవాలి. కుదరకపోతే, హుస్సేన్ దగ్గిరో రామారావు దగ్గిరో పెయింటింగ్ చెయ్యడమన్నా నేర్చుకోవాలి. చిన్నప్పుడు అమ్మ తనకి సంగీతం చెప్పిస్తే బాగుండును, అని అనుకునేది. పోనీ, మార్తాండశాస్త్రి దగ్గిర జయంతి ఫిడేలు నేర్చుకుంటేనే! అయినా తనకి ఏది నేర్చుకోవడం ఇష్టమో? పోనీ గొంతు బాగానే వుంటుందిగదా! లలితసంగీతం నేర్చుకుంటే

మన మాతృదేశానికి మనం ఏదన్నా సాయం చెయ్యాలి. కంపెనీలో తన స్టాకు విలువ కనీసం నూరు కోట్లన్నా అవంగానే, మొట్టమొదటగా అనకాపల్లి చుట్టూరా ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకీ ఒక లైబ్రరీ భవంతి కట్టించాలి. ఒక్కొక్క బడికీ రెండు కంప్యూటరులన్నా ఇవ్వాలి.

ఎంతో బాగుండును.

మన మాతృదేశానికి మనం ఏదన్నా సాయం చెయ్యాలి. కంపెనీలో తన స్టాకు విలువ కనీసం నూరు కోట్లన్నా అవంగానే, మొట్టమొదటగా అనకాపల్లి చుట్టూరా ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకీ ఒక లైబ్రరీ భవంతి కట్టించాలి. ఒక్కొక్క బడికీ రెండు కంప్యూటరులన్నా ఇవ్వాలి. ఒక Mackintosh ఒక PC నూ. తెలుగు పేపర్ల నిండా మన బొమ్మలు గుప్పించేస్తారు! ఏది ఏమయ్యేను గనక! అయినా వెధవ డబ్బు దాచుకొని ఏం చేసుకుంటాం గనక!

వాంఛల తెల్ల గుర్రాలు ఊహల రెక్కలు కట్టుకొని పరిగెత్తుతున్నాయి, ఆకాశవీధిలో!

** ** **

9123, 9123. Call to 9123. This is John, your dispatcher. Pick up your passenger at O'Hare. 30 minutes. United Flight 119 from Seattle. Pick up at vestibule number three అని డిస్పాచర్ జాన్ రాక్షసుడిలా ఉరిమిన అరుపు టాక్సీ రేడియోలో వినపడంగానే, ఆనందరావుకి ఫెళ్ళున లెంపమీద కొట్టి, ఎవడో విలన్ ఇంచక్కటి మంచి కలల నిద్ర మధ్యలో చెరిపి పారేసి లేపినట్టనిపించింది. దబదబ టోపీ సర్దుకొని డిస్పాచర్‌కి Ten, Four అని సమాధానం చెప్పి, టాక్సీ బండి స్టార్ట్ చేశాడు, మాజీ Software Engineer ఆనందరావు. "ఈ పాసింజెర్ ఎవరో? తెలుగువాడు కాకుండా ఉంటే బాగుండును. పాసింజెర్‌ని దింపి, తిరిగి వచ్చేటప్పుడు, దోవలో వాల్ మార్ట్‌లో ఆగి పిల్లలకి పాలూ డయపర్లూ కొని పట్టుకెళ్ళాలి. "గయ్యిమని గొంతు చించుకొని ఏడుస్తూ ఉంటారు పిల్లలూ... వాళ్ళమీద, తనమీదా విసుక్కుంటూ గొంతు చించుకుంటూ అరుస్తూ వుంటుంది ఆవిడా" అని అనుకుంటూ తనని తనే చీదరించుకున్నాడు ఆనందరావు.

టాక్సీ ఎయిర్‌పోర్ట్ వైపుకి పట్టించాడు ఆనందరావు. పాటల టేపు మరీ పాతదేమో, పాత పాట "కాదు సుమా కల కాదు సుమా" అరిగిపోయినట్టు కీచుకీచుగా గీపెడుతోంది, టేప్ ప్లేయర్లో! ●